కర్నూలు । నంద్యాల

వార్త

30 అక్టోబర్ , 2023 సోమవారం పేజీలు 4


## అంబరాన్నంటిని శ్రీశైలంప్రాజెక్టు హైస్కూలు.. వజ్రోత్సవ వేడుకలు



శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్29, ప్రభాతవార్త

శ్రీశైలంప్రాజెక్టు పూర్వ విద్యార్థుల 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడకల సంబారాలు రెండు రోజులపాటు అంబరాన్నంటాయి. ప్రాజెక్టు హైస్కూల్‌లో విధ్యానభ్యసించిన పూర్వ విద్యార్థులు 1963 వ సంవత్సరం నుండి మొదలుకోని పెద్ద సంఖ్యాల్లో పాల్గోని వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. తమకు విధ్యాబుద్దులు నేర్పిన గురువులను కలసుకోని మురిసిపోయారు. వజ్రోత్సవ సంబారాలకు మేము సైతం అంటూ పూర్వ విధ్యార్థులు పిల్లపాపాలతో తరలివచ్చారు. ఈ పూర్వ విధ్యార్థుల వేడుకల సంబారాలను నిర్వహించేందుకు స్పోసా చైర్మన్, సిబిఐ మాజి జెడి లక్ష్మినారాయణ సారధ్యంలో తన తోటి బాల్య మిత్రుల సహకారంతో ఏర్పాట్లు ముమ్మరంగా జరిగాయి. రెండవ రోజు వజ్రోత్సవ సంబారాల్లో పూర్వ విధ్యార్థులం దరితో కలసి కాలనీలోని బైక్ ర్యాలిని నిర్వహించారు. తదుపరి పూర్వ విధ్యార్థులకు సంబందించి డైమైండ్ హౌస్‌ను నూతనంగా జెడి లక్ష్మినారాయణ చేతుల మీదుగా ప్రారంబించారు. ఈక్రమంలోనే రెడ్‌క్రాస్ సోసైటి ఆధ్వార్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంకు పూర్వ విద్యార్థులు పలువురు రక్తదానం చేసారు. అదే విధంగా స్పోసా చైర మ్న్, జెడి లక్ష్మినారాయణతో కలసి పూర్వ విధ్యార్థులందరు బ్యాచ్‌ల వారిగా పోటొలు దిగడం జరిగింది. తదుపరి స్పోసా చైర్మన్, మాజి జెడి లక్ష్మినారాయణ మాట్లడుతూ పూర్వ విధ్యార్థులందరు ఒకచోట కలుసుకోని వజ్రోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. మన ఈ నాటి వేడుకలు బావితరాలకు ఆదర్శంగా, సూర్తిగా నిలుస్తాయని అశించడం



జరుగుతుందన్నారు. ఈ రెండు రోజుల వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకునేం దుకు శ్రమించిన పలువురుపూర్వ విద్యార్థులను, స్థానిక పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. అదే విదంగా స్థానిక కమిటిలో ఉండి విశేష సేవలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వినుకొండ ప్రవిణ్, వట్టి వెంకటరెడ్డిలను ప్రత్యేకంగా అబినందించారు. వ జ్రోత్సవ సంకల్పంలో బాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేకమైన దన్యవాధములు తెలిపారు.

## భూ కబ్జాలు అంటే.. పత్తికొండ..!

పత్తికొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త

భూ కబ్జాలు అంటే పత్తికొండ అనేవిధంగా పట్టణంలో కబ్జాలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో మడ్డిగేరి బ్యాసైడ్, లసుమమ్మ అవ్వ కొండ, జెండాకట్ట తదితర ప్రాంతాల్లో సర్వేంబర్లు 191/1ఎ1, 190/6లో దాదాపు 80సెంట్ల దాకా భూకబ్జా జరిగినట్లు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. అలాగే పార్వతి కొండ భూ కబ్జాదారులకు కాసులపంటగా మారిం దని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆదివారం వచ్చిందంటే భూకబ్జాదారులు బొలోరోలు పెట్టి కొండలను పిండి చేసి సదరం చేసుకుని ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటు న్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్త వ్యవహరిస్తున్నారు. ఈ భూ కబ్జాల్లో రెవెన్యూ అధికారులకు ఏమైన ముడుపులు అందుతు న్నాయా..అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. భూ కబ్జా జరిగిన చోట రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకుండ ఉండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై తహశీల్దార్ విష్ణుప్రసాద్‌ను ప్రభాతవార్త చరవాణి ద్వారా సమాచారం కోరగా తాము ఎవ్వరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే తమ కార్యాల యంలో రికార్డులు వెరిఫికేషన్ చేసి కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అభివృద్ధికి ఆదోని నియోజకవర్గం ఆమడ దూరంలో ఉన్నా చట్టవ్యతిరేక కార్యకలాపాలలో రెండో ముంబాయి పేరు ఏమాత్రం తీసిపోలేదనేది ఆదోని ప్రజానీకం ఎరిగిన సత్యం. క్రికెట్ బెట్టింగ్, బుకీలు, రాష్ట్రేతర మద్యం, కల్తీసారా, అక్రమ దందా, ఆకురౌడీలు ఇలా చెప్పుకుంటూ వెలితే ప్రజా శ్రేయస్సుకు హాని కలిగించే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అసాంఘిక శ(వ్య)క్తులు ప్రస్తుతం పాలకుల పంచన చేరి మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలుగొందుతున్నారని నియోజకవర్గంలో కోడై కూస్తుంది.

• వివరాలు 2లో

- పాలకుల పంచన చేరి మూడు పువ్వులు ఆరు కాయలుగా..!
- యువత జీవితాలతో చలగాటం
- సారలు, తిమింగళాలను పట్టుకొచ్చినా..అడ్డుపడుతున్న శక్తులు

ఆదోని ప్రభాతవార్త :



# పాలకుల పంచాన.. చట్టవ్యతిరేక శ(వ్య)క్తులు..!?

## అప్పులబాధ తాళలేక.. రైతు ఆత్మహత్య

బేతంచెర్ల, అక్టోబర్29, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉసేనాపురం గ్రామానికి చెందిన బోయిని లక్ష్మన్న(38) అనే రైతు అప్పులబాధ తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు లక్ష్మన్న తండ్రి నుండి ముగ్గురు సోదరులకు ఏడు ఎకరాల వ్యవసాయ భూమి వచ్చింది. లక్ష్మన్న ఇద్దరు సోదరులు డ్రైవర్లుగా జీవనం గడుపుతుండడంతో వారిద్దరి వాటా మరో తొమ్మిది ఎకరాలు ఇతరుల నుండి కౌలుకు తీసుకుని మొత్తం 16 ఎకరాల భూమిని సాగు చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాలుగా వర్షాభావం నెలకొనడంతో సరైన దిగుబడిరాక కేవలం ఎరువులు, క్రిమిసంహారక మందుల షాపులోనే దాదాపు రూ.3లక్షల అప్పు చేశాడని వాటితోపాటు ఇతర సాగు అవసరాలకై బంధువులు, మిత్రుల వద్ద మరో రూ.7లక్షలు అప్పు చేశాడని భార్య రాములక్కతోపాటు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పు తీర్చేందుకు మార్గంలేదని కుటుంబ సభ్యులు కూలీకి వెళ్లి జీవనం గడుపుదామని చెప్పినా ఆత్మహత్య శరణ్యంగా భావించి ఈనెల 28వ తేదిన ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగుల మందుతాగి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడని భార్య రాములక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సజ్జద్ అలీ తెలిపారు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.



## క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఆరుగురు అరెస్ట్..!

**- రూ.1.80 లక్షలు నగదు, ఆరు సెల్‌ఫోన్‌లు, 30 లీటర్ల నాటుసారా స్వాధీనం**

ఆదోనిటౌన్, అక్టోబర్29, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారని ఆదోని డీయస్పీ శివనారాయణస్వామి తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితుల వివరాలను డీయస్పీ ఆదివారం విలేకరుల సమావేశంలో వివరించారు. ఆదోని పట్టణంలోని మరాఠీగేరికి చెందిన బోయ ప్రకాష్, వాల్మీకినగర్‌కు చెందిన ఎలకటి మహేష్, బోయగేరికి చెందిన బోయ నరసప్ప, వాల్మీకి నగర్‌కు చెందిన బోయ నరసింహులు, శంకర్‌నగర్‌కు చెందిన చిరంజీవి, బి.ఈశ్వర్‌లు పట్టణంలోని టీబీఎల్ కాలనీ నుంచి మైనార్టీ కాలనీకి వెళ్లే రహదారిలో ఖబరస్తాన్ వద్ద క్రికె బెట్టింగ్ ఆడుతూ పట్టుబడడం జరిగిందన్నారు. పక్కా సమాచారం మేరకు ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమసింహ తమ సిబ్బందితో కలిసి దాడులు చేపట్టగా, పైఆరుగురు నిందితులు ఐసీసీ సీడబ్ల్యూసీ-2023 (ఇంగ్లాండ్ మరియు ఇండియా మ్యాచ్) సందర్భంగా బెట్టింగ్ ఆడుతూ పట్టుబడడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి రూ.1.80 లక్షలు నగదు, ఆరు సెల్‌ఫోన్‌లు, ఆరు ప్లాస్టిక్ క్యాన్‌లలో ఉన్న 30 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నరు. వారిపై కేసులు



నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పోలీసులను డీయ స్పీ అభినందించారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ అబ్దుల్‌సమద్, కానిస్టేబుళ్ల లక్ష్మన్న, రామచంద్ర, రంగస్వామి, సుధీర్‌కుమార్, సుధాకర్‌లు పాల్గొన్నారు.












## అక్రమ ఇసుక రవాణా..!

**పోలీస్ డిపార్ట్‌మెంట్, అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పి ట్రాక్టర్ ఓనర్లు ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.**

పత్తికొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కనకదిన్నె దగ్గర వంకలోని ఇసుకను ట్రాక్టర్ ఓనర్లు అక్రమ రవాణా చేస్తూ ఎవరికైనా పట్టుబడితే పోలీస్, అధికార పార్టీ నాయకులు, మంత్రి పేర్లు చెప్పి తప్పించుకుంటు న్నారు. దీంతో ఇసుకాసురులు ఇసుకను యధేచ్ఛగా తవ్వుకుని సొమ్ము చేసు కుంటు న్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక రూ.3800ల నుండి రూ.5వేల దాకా ఉంది. అయితే ట్రాక్టర్ ఓనర్లు ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు..ఆరు కాయలుగా.. కొనసాగిస్తు న్నారు. పట్టణంలోకి వచ్చేటప్పుడు పట్టణ సమీపాన అధికారుల కంటికి కనబడకుండ ఉండేందుకు అక్కడ కొంతమంది నిఘాబృందంను ఏర్పాటు చేసుకుని సులభంగా ఇసుకను పట్టణం లోకి తరలిస్తున్నారు. అయితే పోలీస్, రెవెన్యూ, సెబ్ అధికారులకు ఇసుక అక్రమ రవాణా తెలిసినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారా..లేక ట్రాక్టర్ ఓనర్లతో లోపాయికారి ఒప్పందం ఏమైనా కుదుర్చుకు న్నారా..?అనే అనుమా నాలు ప్రజలు వ్యక్తం చేశారు. కొందిమంది ట్రాక్టర్ ఓనర్లు నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తుండడం విశేషం. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఇసుకాసురుల భరతం పట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయమై తహశీల్దార్ విష్ణుప్రసాద్‌ను ప్రభాతవార్త చరవాణి ద్వారా సమాచారం కోరగా తాము ఎవ్వరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన తెలిపారు.



## మాటలు చెప్పే నైజం కాదు - చేసేతత్వం నాది : కాటసాని



కోవెలకుంట్ల, అక్టోబరు 29, ప్రభాతవార్త

నియోజక వర్గానికి ఏదైన చేయ్యాలనుకుంటే మాటు చెప్పే నైజము కాదు నాది చేసేతత్వం అందుకే ప్రజలను నన్ను అదరిస్తున్నారని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. అదివారము కోవెలకుంట్ల పట్టణంలోని రూ 1కోటి 20లక్షలతో నిర్మించనున్న షాదిఖానా నిర్మాణానికి ఎంఎల్ఎ కాటసానిరామిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన సమావేషములో కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ తాను ఏదైన చెస్తానంటే దానిని చేసి చూపించే వ్యక్తిత్వం ఉన్న మనిషినని చెప్పారు. అలాగే ఏదైతే చెస్తానో దానినినే చెబుతానని చెప్పారు. మా ప్రభుత్వం అదికారములోకి వచ్చిన పిదప సంక్షేమంతో పాటు అబివృద్ధి పుంతలు వేయిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా వైయస్ అంటే అబివృద్ధి బ్రాండు లాంటివారని చెప్పారు. గతంలో అ మహ నేత డాక్టరు వైయస్అర్ ముస్లీంలకు 4శాతము కల్పించి ముస్లీంల మనస్సుల్లో దేవుడుగా నిలిచారని చెప్పారు. అయన అడుగుజాడల్లో అయన తనయుడు జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని చెప్పారు. కోవెలకుంట్లలో మాట చెప్పిన విదముగానే ముస్లీం లకు షాదీఖాన నిర్మాణమునకు రూ కోట్టి 2లక్షలు మంజూ రు చేయించామని చెప్పారు. ఈ విదులు చాల పోతే అదన ముగా నిదులు విడుదల చేయిస్తామని చెప్పారు. ఈకార్య క్రమంలో మండల పార్టి అద్యక్షులు నాగార్జునరెడ్డి, జెపిటిసి సభ్యులు వెంకటలక్ష్మమ్మమ్మ, సర్పంచు సరళ, ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి, మండలకోఅప్షన్ సభ్యులు దిల్కుభాష, అత్తరుజుహీద్, గఫూరు, మైను ఇరిగేషన్ శాఖ చైర్మన్ కర్రగిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లెరూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణంలోని స్థానిక జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఆదివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన టీడీపీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ముఖ్య నాయకులతోపాటు నియోజకవర్గంలోని క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్‌లెవల్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు అదే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవలే మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మేనిఫెస్టోకు సంబంధించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలి అనే అంశం పై దిశానిర్దేశించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా టీడీపీ మేనిఫెస్టోలో భవిష్యత్తుకు గ్యారెంటీలోని సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని గ్రామ నాయకులతోపాటు బూత్‌ఇన్‌చార్జ్‌లు, కస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాల్లో నారా చంద్రబాబు నాయుడు మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే మహాశక్తి పథకం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి



మహిళకు నెలకు రూ.1500లు చొప్పున ఏడాదికి రూ.18వేలు లబ్ది చేకూరనుందని అదే విధంగా మహిళలకుబస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. అలాగే ఈ సూపర్‌సిక్స్‌లో భాగంగా రైతన్నలను పరిగణనలోనికి తీసుకుని ప్రతి ఏటా రూ.20వేలు ఇవ్వడం జరుగుతుందని అలాగే రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ఇన్‌ఫుట్ సబ్సిడీ, సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులు అందించడం జరుగుతుంద న్నారు. పేదలకు ఏడాదికి ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలిండర్లను అందజేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను గెలుస్తానని ధీమాతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్లక్ష్యంగా ఉండకుండా టీడీపీ విజయం కోసం కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకుడు బాజీ చౌదరి, బనగానపల్లె గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ బనగానపల్లె మండల అధ్యక్షులు, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమాం రెడ్డి, మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి, టీడీపీ కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు మూల రామేశ్వరరెడ్డి, వెంకటా పురం గడ్డం భాస్కర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, బొబ్బల రామ మద్దిలేటిరెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, బొబ్బల గోపాల రెడ్డి, బొబ్బల మదనభూపాల్‌రెడ్డి, ఎర్రబోలు పవన్ కుమార్‌రెడ్డి, రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాశీంబాబు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విజయవంతం చేశారు.




# పాలకుల పంచాన చట్టవ్యతిరేక శ(వ్య)క్తులు..!

**(తరువాయి)** ప్రస్తుతం వన్డే వరల్డ్‌కప్ సీజన్ నడుస్తుండగా ఖాఖీలు బుకీలపై కేసులు పెట్టి లాఠీలతో ఝులిపించాలని కాచుకుని కూర్చున్నా ఆయా ప్రాంతాల్లో దొరికిన వారిని దొరికినట్టు స్కెచ్చులు వేసి సొరలు,తిమింగళాలను పట్టు కొచ్చినా కేసుల్లో చిత్తం లేకనో..చిత్తశుద్ధి లేకనో..కాసులకో..లేక పెద్దరికానికో..తలొగ్గి చిక్కిన సొరలు,తిమింగళాల వలలకు పెద్దపెద్ద చిల్లులతో భయటపడి చివరిగా చిన్న చిన్న చేపలనే చూపించే పరిస్థితి కొనసాగు తుండగా నిమిషాల వ్యవధిలో పెద్దసొరలు, తిమింగళాలు బయట ప్రత్యక్షమవు తుండడంతో నియోజకవర్గ ప్రజల్లో డాలర్ల ప్రశ్నగా మిగిలింది. దీనంతటికి కారణం పాలకపక్ష పంచాన అసాంఘిక శ(వ్య)క్తులు చేరడమే కారణమా..?ఎన్ని తప్పులు చేసినా గొడుగు పంచాన చేరితే పాపాలు పతాపంచలై వున్యవంతులవుతారా..అంటూ అధికారులు, పాలకులపై ప్రజలు మండిపడుతు న్నారు. అసాంఘిక కార్యకలాపాలు చేసే వారందరు పార్టీలకు,రాజకీయ నాయకులకు దూరంగా ఉండి గతంలో పబ్బం గడుపుతుండేవారు. తెరవెనుక ఈ మద్యకాలంలో ఆ శక్తులు గడపగడపలు దాటి వంద అడుగులు ముందుకేసి వారి సామాజిక వర్గ బంధువులు,స్నేహితులు పట్టణ,గ్రామీణ ప్రాంతా ల్లో కౌన్సిలర్లు,సర్పంచ్‌లు మరిన్ని పదవులలో ఉన్నారని గ్రహించి వారి పంచాన చేరి వీధివీధిన మద్యంను దారళంగా అమ్ముకుంటూ, మరికొందరు క్రికెట్ బుకీలు విచ్చలవిడిగా యువత జీవితాలతో బెట్టింగుల ద్వారా బిల్డింగులపై బిల్డింగులు కొంటూ తెరముందు ఏమీఎరగదన్నట్లు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ద్వారా అధికారికంగా నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న ఆరోగ్య సురక్ష లాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో అన్నీ వారే ముందుండి నడుపుతూ నాయకుల మెప్పులు పొందుతున్నారని తెలుస్తుంది. నిజానికి అసాంఘిక శక్తులు పాలకుల ద్వారా మెప్పులు పొందినా..?ఈ కార్యక్రమాలు వారితో ఇలాగే కొనసాగితే పాలకపక్షానికే తిప్పలు తప్పవనేది నాయకులు గ్రహించాలి..?ఎవరు ప్రజా సేవకులు,ఎవరు చట్టవ్యతిరేకులనేది ప్రజలు గమనిస్తున్నారనేది పాలకులు తెలుసుకోవాలి. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వారు చేసే అసాంఘిక కార్యకలాపాల వలన బెట్టింగులలో అప్పులపాలై,రాష్ట్రేతర మద్యంకు బానిసై ఎన్నో తాళిబొట్లు తెగిపడి రోడ్డున పడ్డాయనేది జగమెరిగిన సత్యం. వారు చేసే వికృతి చేష్టల ఆదాయానికి ఆ ప్రాంత ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంత రోదిస్తున్నారో వారి జీవితాలలోకి వెల్లి చూస్తే తెలుస్తుంది. నిజానికి అధికార పార్టీలో కొందరు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఉప్పు అందించే పట్టణ,గ్రామీణ నాయకులు ఉన్నారనేది ఆదోని నాయకులకైనా తెలుసోలేదో..?తెలియకుంటే ప్రజాశ్రేయస్సుని పరిగణలోకి తీసుకుని తెలుసుకుని సరిచేసుకోవాలి..! తెలిసే పక్కన తిరుగుతున్నారంటే మాత్రం చాపకింద నీరులా ప్రజల్లో ఈ విషయం పాకి పాకి వారికే ముప్పు వచ్చే ప్రమాదం ఉందని నాయకులు తెలుసుకోవాలి. పార్టీని వెన్నంటే నడిపించి గెలిపించిన అసలైన కార్యకర్తలెవరో..అవసరాల కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టే చట్టవ్యతిరేకులెవరో..తెలుసుకోకపోతే మొత్తానికే మోసం వస్తుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఏదిఏమైనా ప్రజాశ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని నాయకులు చట్టవ్యతిరేక వ్యక్తులను చట్టానికి వదిలేస్తారా..?వారే మా శక్తులనుకుని మునుపటిలాగే పంచనచేర్చుకుని ఖాకీలతో పెద్దరికం చూపిస్తారా..అనేది వేచిచూడవలసిందే మరి..!

## తోగుటవీర క్షత్రీయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా నాగేశ్వర్‌రావు



**బండిఆత్మకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** తోగుటవీర క్షత్రీయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదివారం గుంటూరు జిల్లా బండ్లమూడి గార్డెన్స్‌లో రాష్ట్ర వీరక్షత్రీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చింతా నాగేశ్వర్‌రావుకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు మేడం వీరాంజనేయ ప్రసాద్ నియామక పత్రం అందజేశారు. చింతా నాగేశ్వర్‌రావు నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలానికి చెందినవారు. ఈసందర భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని తోగటవీరక్షత్రీయ కుల సంఘం అభివృద్ధికి కుల బంధువుల అభివద్ధికి పాటుపడతానని తెలిపారు. నా పై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు మేడం వీరాంజనేయ ప్రసాద్ నంద్యాల జిల్లా తోగుటవీరక్షత్రీయ బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తోగటవీరక్షత్రీయ సంఘం కులగురువు శ్రీశ్రీశ్రీదివ్యజ్ఞానందగిరి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర యువజన కార్యవర్గం, మహిళా కార్యవర్గం తోగటవీరక్షత్రీయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలి

– టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి



**మంత్రాలయం, అక్టోబర్ 29,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిఅన్నారు.ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో టిడిపి రాష్ట్ర సమితి పిలుపుమేరకు కళ్ళు తెరిపిద్దాం అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరూ కళ్ళకు గంతలు కట్టుకొని నిజం గెలవాలి అంటూ నినాదాలు చేస్తూ చంద్రబాబుకు మద్దతు తెలిపారు.రాఘవేంద్ర సర్కిల్ నుండి శ్రీమఠం వరకు ఈ ఆందోళన చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,ఎల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి,బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,అశోక్‌రెడ్డి,మీడియా కో-ఆర్డినేటర్ విజయరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి,నాగరాజు,జెట్టి వీరేష్,వట్టెప్ప నరసింహులు, సు ంకప్ప, భీమన్న, యోబు, సుజ్ఞానం, దుబ్బన్న, ఇశ్రాయేలు,నాగరాజు,రవి,శివ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత సైనికుల సమస్యలను పరిష్కరిస్తాం



**ఆదోనిలీగల్, అక్టోబర్29, ప్రభాతవార్త ;** విశ్రాంత సైనికుల సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా సైనికుల అధికారిణి శ్రీమతి రత్నరూత్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆదోని డివిజనల్ ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత సైనికుల కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటు అయిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. విశ్రాంత సైనికులు, అలాగే వితంతువులు భర్త మరణానంతరం వారికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన బకాయిలు ఎలా పొందాలో వివరించారు. అలాగే సైనికుల పిల్లలు ప్రధానమంత్రి ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్ ఎలా పొందాలో వివరించారు. ప్రభుత్వ పథకాలు విశ్రాంత సైనికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాత గుర్తింపు కార్డులు ఉన్న వారికి కొత్త గుర్తింపుకార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, గోపాల్, సీఆర్‌స్వామి, విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు



**బనగానపల్లెరూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్‌కు మద్దతుగా అలాగే జగనాసుర చీకటి పాలనకు నిరసిస్తూ ఆదివారం బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో గల రాఘవేంద్ర ఫ్యాన్సీ స్టోర్ దగ్గర బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులతో కలిసి కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.అనంతరం నిజం గెలవాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సమక్షంలో టీడీపీలో చేరిన కోడూరు పుల్లయ్య



**బనగానపల్లెరూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామలకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కోడూరు పుల్లయ్య ఆదివారం టీడీపీలో చేరడం జరిగింది.ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి కోడూరు పుల్లయ్యకు తెలుగుదేశం పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## మహిళల ఆర్థికచైతన్యమే తెదేపా లక్ష్యం



**బండిఆత్మకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మహిళల ఆర్థికచైతన్యమే తెదేపా ప్రధాన లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం మహిళా మహాశక్తి కన్వీనర్ గంగాదేవి అన్నారు.ఆదివారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు పిట్టం రామకృష్ణారెడ్డి, బండి శ్రీను అధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా మహాశక్తి కన్వీనర్ గంగాదేవి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం తెదేపా లక్ష్యమని మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత టిడిపిదే అని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ఎనలేని కృషిచేశారన్నారు. మహిళల సంక్షేమం కోసమే టిడిపి అధినేత చంద్రబాబు మహాశక్తి పథకాలు రూపొందించారన్నారు. చంద్రబాబుతోనే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తాటికొండ బుగ్గరాముడు, బండి మహేష్, వెంకటరాముడు, వైస్ సర్పంచ్ శ్రీనివాసులుగౌడ్, చాకలి పుల్లయ్య, జాకీర్‌ఖాన్, వైవి శ్రీకాంత్‌రెడ్డి మహిళలు అరుణమ్మ, సరోజమ్మ, లక్ష్మీదేవి, వెంగళ్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**నిజం గెలవాలని కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన తెలుపుతున్న తెదేపా శ్రేణులు:** టిడిపి నేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆయనకు మద్దతు తెలుపుతూ కళ్ల తెరిపిద్దాం కార్యక్రమం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో నిర్వహించారు. నారా లోకేష్ పిలుపుమేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో చంద్రబాబు అభిమానులు, మద్దతుదారులు ఆదివారం 7 గంటల నుండి 5 నిమిషాల పాటు జగన్ పాలనకు వ్యతిరేకంగా కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపినట్లు పిట్టం రామకృష్ణారెడ్డి, బండి శ్రీను, తాటికొండ బుగ్గరాముడు, జాకీర్‌ఖాన్, వైవి శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి నేరం చేయకున్నా అక్రమంగా అరెస్టుచేసి జైల్లో పెట్టారని చంద్రబాబుకు బెయిల్ రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోకుట్రలు పడుతుందని మన రాష్ట్రానికి సైకో జగన్ పాలన అవసరం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓట్లువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుకు నిరసనగా కళ్ళకు గంతలు



**కోవెలకుంట్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆయన భార్య నారా భువనేశ్వరీ చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమానికి సంఘీభావంగా నారా లోకేష్ పిలుపు మేరకు కోవెలకుంట్ల మండలంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర భంగా వారు అక్రమ అరెస్టును నిరసిస్తు కళ్ళకు గంతలు కట్టుకొని నిజం గెలవాలి, న్యాయం గెలవాలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి సైకో జగన్ పోవాలి, సైకిల్ రావాలి అంటూ నిజం గెలవాలి, న్యాయం గెలవాలంటూ నినదించారు. కార్యక్రమంలో మహిళావిభాగం తరుపున గడ్డం నారాయణమ్మ, లక్ష్మమ్మ, దూదేకుల దస్తగిరమ్మ, కోవెలకుంట్ల మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డం నాగేశ్వర్‌రెడ్డి, ఎస్ శంకర్‌రెడ్డి, ఎస్ తులసిరెడ్డి, ఎస్ రామకృష్ణారెడ్డి, సాహెబ్ బాష, టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ నియోజకవర్గాల వైపు... మాజీ గ్రంథాలయ చైర్మన్ చూపు..!



: ఎన్నికల సమయం అసన్నం కావడంతో కీలకమైన రాజకీయాలు
: దళిత సామాజిక వర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తున్న నాయకుడు
: మాజీ న్యాయశాఖ మంత్రి అయ్యపురెడ్డి, ఏరాసు ప్రతాపరెడ్డి అశీస్సులతో రాజకీయం
: ఈసారి జరగబోయో ఎన్నికల్లో ఎంఎల్ఏ పీఠం కోసం కసరత్తు

ఆత్మకూరు అక్టోబర్29,ప్రభాతవార్త: దళిత సామాజిక వర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలలో చక్రం తిప్పుతున్న నాయకుడికి ఎన్నికల సమయం అసన్నమైంది. ఎస్సీ నియోజకవర్గాలలో తన కంటు ఓ ప్రత్యేకత ఉండేందుకు కీలకమైన రాజకీయాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో సివిల్ సప్లై డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యువ మహిళ నాయకురాలు రాష్ట్రంలో అధికార పార్టీలో తీవ్రమైన రాజకీయాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ నియోజకవర్గాలలో తన తండ్రి ఎంఎల్ఏ పీఠం దక్కించుకునేందుకు టికెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఒక్కప్పుడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో రాజకీయంగా ఎదిగి అన్ని వర్గాల ప్రజలకు ఓటు బ్యాంకు ఉన్న నాయకుడిగా చక్రం తిప్పిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గ్రందివేముల బాలన్న రాజకీయ ప్రస్థానంపై పాఠకులకు వార్త జాతీయ దినపత్రిక ప్రత్యేక కథనంను అందించనుంది. శ్రీశైలం నియోజకవర్గం విభజన కాకముందు ఆత్మకూరు నియోజకవర్గంగా ఉన్నప్పుడు 1994 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో గ్రందివేముల బాలన్న రాజకీయంగా అడుగు పెట్టారు. కేంద్రం నుంచి రాష్ట్రం వరకు రాజకీయ పలుకుబడి ఉన్న మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు అయ్యాపురెడ్డి, ఆయన కుమారుడు మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి ఆశీస్సులతో రాజకీయంలోకి వచ్చారు. ఎంఎల్ఏగా గెలుపొందిన ఏరాసు ప్రతాపరెడ్డి 2005 సంవత్సరంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హాయంలో ఎస్సీలకు శాశ్వితంగా నిలచిపోయో పనులను చేపట్టారు. ల్యాండ్ పర్చస్ స్కీమ్ క్రింద నియోజకవర్గంలో దాదాపు 500ల మందికి పైగా 1500ల ఎకరాల భూ పంపిణి కొనసాగించిన ఘనత మాజీ గ్రంథాలయ చైర్మన్ బాలన్నకు దక్కిందని చెప్పవచ్చు. 1997 - 98 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో కీలకమైన రాజకీయాలు కొనసాగించారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తున్న నేపథ్యంలో రాజకీయంగా అనుచితవేతకు కొందరు నమ్ముకున్న నాయకులు వెన్నుపోటు రాజకీయాలు కొనసాగించడంతో రాజకీయాలకు దూరంగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీలో జిల్లా నుంచి మండల స్థాయి వరకు చేశారు. 2013 సంవత్సరంలో 3 సంవత్సరాలుగా ఆత్మకూరు గ్రంథాలయ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. 150మంది మైనార్టీలకు బిసి కార్పోరేషన్ ద్వార రుణాలు, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దాదాపుగా 100మందికి పైగా రుణాలు ఇప్పించడం జరిగింది. మాజీ మంత్రి మారెప్ప ఆశీస్సులతో డిఆర్‌డిఏ క్రాంతి పథకం ద్వారా బ్యాంకు వారి ప్రమేయం లేకుండానే అర్హులైన లబ్దిదారులకు రుణాలు ఇప్పించి రాజకీయంగా చరగని ముద్ర వేసుకున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం నంద్యాల జిల్లా వైసిపి ఎస్సీ సల్ అధ్యక్షునిగా మాజీ గ్రంథాలయ చైర్మన్ బాలన్న పదవులు కొనసాగించారు. ప్రస్తుతం వైసిపి పార్టీలో ఈయన కూతురు సివిల్ సప్లై డైరెక్టరుగా పార్వతి నామినేటేడ్ పదవులో అవకాశం దక్కడంతో 2024 ఎన్నికల్లో ఎంఎల్ఏ టికెట్ కోసం ఎస్సీ నియోజకవర్గాలలో ముమ్మరంగా రాజకీయాలు మాజీ గ్రంథాలయ చైర్మన్ బాలన్న కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## నిజం గెలవాలి పేరుతో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపిన టీడీపీ,జనసేన శ్రేణులు



**బేతంచెర్ల, అక్టోబర్29, ప్రభాతవార్త:** టీడీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి నినాదంతో ఆదివారం బేతంచెర్ల పట్టణంలోని పాతబస్టాండ్ తోపాటు ఆర్ఎస్ రంగాపురం,రుద్రవరం గ్రామాల్లో టీడీపీ,జనసేన శ్రేణులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.పట్టణంలోని పాతబస్టాండ్ నందు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నిజం గెలవాలి సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేయడం జరిగింది.అలాగే మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆధ్వర్యంలో ఆర్ఎస్ రంగాపురంలోను ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరెడ్డి,సమన్వయ కమిటీ పట్టణ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్,కార్యదర్శి ఉన్నం సుధాకర్,కౌన్సిలర్లు,క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు,ఆవుల రామకృష్ణ,లోకేష్ గౌడ్,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు దారుణం



**ఆస్పరి, అక్టోబరు 29, ప్రభాతవార్త :** తెదేపా అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు దారుణమని మాజీ ఎంపిపి క్రిష్ణయాదవ్,మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్న,మండల ఉపాధ్యక్షులు సుదర్శన్,టిడిపి యువ నాయకులు సతీష్‌కుమార్‌లు అన్నారు. ఆలూరు తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టిడిపి అధినేత చంద్రబాబు విడుదల కోరుతూ ఆస్పరిలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో తెదేపా నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కక్ష్యపూరితంగానే అక్రమ కేసులో ఇరికించి ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారన్నారు. దుర్మార్గపు జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. చంద్రబాబు తన పాలనలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ప్రారంభిస్తే సైకో జగన్ అధికారంలోకి వచ్చి స్కిల్ డెవలప్‌మెంట్‌ని కిల్ చేసి విధ్వంస పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉసేని,రాజు,గోపాల్,తెలుగు యువత నాయకులు రాఘవేంద్ర,ఫోటో వీరేష్,మహేష్,ఉపేంద్ర,మారేష్, సంజయ్,సాగర్,రామాంజి,లోకేష్,మనోహర్,హరి తదితరులున్నారు.

## జిపిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

– 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి



**కర్నూలు విద్య, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగస్థులకు, ఉపాధ్యాయులకు పెన్షనర్లకు, కార్మికులకు నిత్యావసర ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే విడుదల చేయాలని,పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్టీయు భవన్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్థన్ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు గోకారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు నిత్యావసర ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిచెల్లించాలని పాఠశాలల కరెంటు బిల్లుల ప్రభుత్వమే చెల్లిస్తుందని హామి ఇచ్చినప్పటికి ఇంతవరకు అచణకునోచుకోలేదని పాఠశాలల నిర్వహణ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పాదయాత్రలో ఇచ్చిన హామి మేరకు సిపిఎస్, జిపిఎస్‌ను రద్దుచేసి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే 117 జిఓను రద్దుచేయాలని, జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఇచ్చిన హామి మేరకు సెప్టెంబరు 30 కల్లా జడ్పీ పిఎఫ్, ఏపీజిఎల్ఐ రుణాలు, ఫైనల్ పేమెంట్‌లు గత సంవత ్సరం నుండి పెండింగ్‌లో ఉన్నసరెండర్ సెలవుల బిల్లులు మంజూరు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీసు నిబంధన రూపొందించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు షఫీ, సుధాకర్‌గౌడ్, జగదీష్, శ్రీధర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యను నాశనం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాలు

– పిడిఎస్‌యు జిల్లా నాయకత్వం



**నంద్యాల టెక్కె, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాయని పేద విద్యార్థులకు విద్య అందకుండా చేస్తున్నాయని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జునైద్‌బాషా, జిల్లా అధ్యక్షులు రఫీ, ప్రధాన కార్యదర్శి నాగ రాజులు పేర్కొన్నారు. ఆదివారం నిశాంతి భవనంలో ప్రత్యే క సమావేశాన్ని నిర్వహించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కాషాయికరణ, ప్రైవేటీకరణ దిశగా పనిచేస్తుందని రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత ్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో ప్రాథమిక పాఠశాలల విలీనంతో విద్యావ్యవస్థ నాశనం అవుతుందన్నారు. నవంబరు 16న జిల్లాలో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్య వ్యతిరేక విధానాలపై ఉద్యమించేందుకు విద్యార్థులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలాజీ, నవీన్, రవితేజ, రమణ, విజయ్, బాలు, రవీంధ్ర, కిరణ్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## నిజం గెలవాలితో కళ్లు తెరిపిద్దాం-తెదేపా

– వెల్దుర్తి మండలంలో తెదేపా శ్రేణుల నిజం గెలవాలి కార్యక్రమం



**వెల్దుర్తి, అక్టోబర్29, ప్రభాతవార్త :** నిజం గెలవాలి కార్యక్రమంతో కళ్ల తెరిపిద్దాం అని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి తెదేపా కారా ్యలయంలో ఆదివారం టి.ఇ.బలరాంగౌడ్ తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి కళ్లకు గంతలు కట్టుకొని చంద్రబాబునాయుడుకు మద్దతుగా నిజం గెలవాలి అని గట్టిగా అరిచారు.ఈ సందర్భంగా బలరాంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.అదేవిధంగా మండలంలోని గుంటుపల్లిలో ఈదుల వెంకటరాముడు,మల్లెపల్లిలో నాయుడు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకొని నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరభద్రుడు,మెకానిక్ నారాయణగౌడ్,కలుగోట్ల రామక్రిష్ణ,చిన్నగోపాల్‌గౌడ్,రామళ్లకోట శశి.నార్లాపురం శీను,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంతలు కట్టుకొని నిరసన తెలిపిన టీడీపీ నాయకులు



**గోనెగండ్ల అక్టోబరు 29 ప్రభాతవార్త :** టీడీపీ జాతీయ అధ ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమ అరెస్టు నిరసిస్తూ కళ్లకు గంతలు కట్టుకొని కార్యక్రమం మండల కేంద్రమైన గోనెగండ్లలోని టీడీపీ నాయకులు నిరసన తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపు మేరకు అలాగే మాజీ కేంద్రమ ంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు, అలాగే రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు మేరకు మండల టీడీపీ నాయకులతో కలిసి టీడీపీ అధినేత మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చెన్నల రాయుడు, బాబునాయుడు,కౌలుట్లయ్యనాయుడు,అక్బర్ వలి మాట్లాడుతూ రాజమండ్రి జైల్లో ఆయన ఆరోగ్యం బాగుపడలని కోరుకున్నారు.అలాగే అక్రమ అరెస్టును నిరసించారు. చంద్రబాబు కడిగిన ఆణిముత్యంల బయటికి వస్తారని అన్నారు.అలాగే మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు కలిసి కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ రంగాపురంలో ఉచిత వైద్యశిబిరం



**బేతంచెర్ల, అక్టోబర్29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో కర్నూలు ఆర్ఆర్ హాస్పిటల్ వైద్యులు లయన్స్‌క్లబ్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.డాక్టర్ బాలమద్దయ ్య వైద్యబృందం షుగర్, బీపీ, గ్యాస్ట్రబుల్,ఇతర వ్యాధులను పరీక్షించి మందులను అందజేయడం జరిగింది. అవసరమైన వారికి శస్త్ర చికిత్స నిమిత్తం కర్నూలు ఆర్ఆర్ ఆసుపత్రికి సిఫార్సు చేసినట్లు వైద్యులు తెలిపారు.ఈ శిబిరంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారక్షణ భేరి యాత్రను జయప్రదం చేయండి - సీపీఎం

**బేతంచెర్ల, అక్టోబర్29, ప్రభాతవార్త:** సీపీఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 31న చేపట్టే ప్రజారక్షణ భేరి బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు ఆదివారం పాదయాత్ర చేపట్టి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.సీపీఎం కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు యల్లయ్య,ఇతర ప్రజా సంఘాల నాయకులు స్థానిక రైల్వేస్టేషన్ నుండి కొత్తబస్టాండ్ వరకు పాదయాత్రను కొనసాగిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.దేశంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తుందని వీటితోపాటు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపేందుకు చేపట్టిన ఈ యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

– విద్యార్థి యువజన సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం



కర్నూలు విద్య, అక్టోబర్ 29, ప్రభాతవార్త: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో నవంబరు 8న జరిగే కేజి నుండి పీజీ వరకు చదివే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుఉ ఎస్ శరత్‌కుమార్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, టిడిపి మండల అధ ్యక్షులు గోవిందరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్, సిపిఎం మండల కార్యదర్శి నాగన్న ఆర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, ఎఐఎస్ఏ జిల్లా సహాయ కార్యదర్శి పెద్దయ్య, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అయ్యన్న, ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజులు పిలుపునిచ్చారు. ఆదివారం ఓర్వకల్లులోని స్థానిక పొదుపు భవన్‌లో విద్యార్థి యువజన సంఘాల అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ అస్తులను బడా కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అమ్మేస్తుందన్నారు. అనేక త్యాగాలతో 32 మంది విద్యార్థి, యువజన నాయకుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు పరి శ్రమను కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం తగదన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పరి శ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కలి ్పంచడం లో ఘోరంగా విఫలమయిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడంలో రాష్ట్రప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిసో ్తందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బంద్‌కు సంపూర ్ణమద్దతు తెలిపి మీ వైఖరిని తెలియజేయాలన్నారు. సమావేశంలో ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు వినయ్, ఆశోక్, రాహుల్, అభి, శ్యామ్, గోవర్ధన్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ శ్మశాన వాటికకు విడుదలైన నిధులు ఏమయ్యాయి..!

**- రూ.కోటి నిధులు ఎమయ్యాయి**

**ఆదోనిటౌన్, అక్టోబర్29, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని హిందూ శ్మశాన వాటికకు విడుదలైన నిధులు రూ. కోటి నిధులు ఏమయ్యాయి.... శ్మశాన వాటికలో అభివృద్ధి ఏదీ అని టీడీపీ మైనార్టీ నాయకులు ఉమ్మిసలీమ్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆయన హిందూ శ్మశాన వాటికలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెల హిందూ శ్మశాన వాటికకు ఎన్ని నిధులు వచ్చాయి, ఎంత పని జరిగిందని వివరాలను ఆర్‌టీఐ చట్టం ద్వారా



మున్సిపల్‌కమిషనర్‌ను అడుగగా, రూ.9.50 లక్షలు గర్సు రహదారికి మంజూరయ్యాయని చెప్పడం జరిగిందన్నారు. ఆ డబ్బులను శ్మశాన వాటికలో రోడ్డు వేశారా లేక స్వాహా చేశారా అని ప్రశ్నించడం జరిగిందన్నారు ఇదే శ్మశాన వాటిక కోసం 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.78.50 లక్షలు శ్మశాన వాటికలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. అలాగే శ్మశాన వాఇకలో దహనం చేసే బిల్డింగ్‌లకు 14వ వార్డిక సంఘం నిధుల రూ.కోటి విడుదల కాగా ఆ నిధులను ఎక్కడ ఖర్చు చేశారో అధికారులు చూపడం లేదన్నారు. అధికారులు కానీ, కాంట్రాక్టర్‌లు గానీ ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి గానీ ఈ విషయంపై స్పందించడం లేదన్నారు. దహనం చేసే మిషన్, పైపులు ఇవేనా అని ఆయన ప్రశ్నించారు. వీటికి అంత ఖర్చు అవుతుందా, ఆధారాలు ఎక్కడా అని ప్రశ్నించారు. ఆదోని ప్రజల తరపున తాను అధికారులను, ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి నిధుల ఖర్చు వివరాలను పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియజేయాలన్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడి ఉంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మాలమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,అక్టోబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం



,బిల్వార్చన, బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహా మంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. మహిళలు,భక్తులతో దేవరగట్టు కిటకిటలాడింది. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంతం కిటకిటలాడింది.

## ఆర్టీసీ డ్రైవరుపై దాడిని నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన




**నంద్యాల టెక్కె, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కావలి సమీపంలో ఆర్టీసీ డ్రైవర్‌పై అల్లరి మూకలు చేసిన దాడికి నిరసనగా ఆదివారం నంద్యాలలో ఆర్టీసీ యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించిన ఈనిరసన కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీపతి, రీజనల్ సెక్రటరీ జి.శేషన్న, రీజనల్ ఛైర్మెన్ అల్లాబకాష్, డిపో అధ్యక్షులు ఎస్ఎన్‌వీ.రమణ, అసిస్టెంట్ సెక్రటరీ ఎంఆర్.శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జీఏఎస్.రెడ్డిలు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవరు తన విధుల్లో భాగంగానే రోడ్డుకు అడ్డంగా నిలిపి ఉంచిన వాహనం తొలగించాలని హారను కొట్టినందుకు దాడి చేసి గాయపర్చడం అమానుష చర్య అన్నారు. కిలోమీటరు వరకు తన అనుచరులతో బస్సును వెంబడించి నిర్మాన్యుష ప్రదేశంలో బస్సును ఆపి డ్రైవరుపై దాడి చేసి గాయపర్చారన్నారు. ఈ విషయం మీడియాలో పెద్దఎత్తున ప్రచారం కావడంతోనే విషయం వెలుగులోకి వచ్చిందని దీంతో ఆర్టీసీసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో దాడిని నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఉద్యోగులపై దాడులకు పాల్పడడం దారుణమని దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఉద్యోగులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పీడీఎస్‌యూ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



**నంద్యాల టెక్కె, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నంద్యాలలోని వివేకానంద ఆడిటోరియంలో నవంబరు 16న జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఆదివారం నిశాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కే.జునైద్ బాషా, జిల్లా అధ్యక్షులు ఎస్ఎండీ.రఫీ, ప్రధాన కార్యదర్శి కె.నాగరాజులు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం పీడీఎస్‌యూ నక్సల్బరీ శ్రీకాకుళ సాయుధ పోరాట వెలుగులో ఉస్మానియా యూనివర్శిటీలో ఉద్భవించిందన్నారు. ఆస్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేస్తోందని అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కాషాయికరణ, ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి వాగ్దానం చేసిన మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి నిరుద్యోగులను నట్టేట ముంచిందని ఆరోపించారు. ఇక రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తోందని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉండే సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేక అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు హైస్కూల్ విలీన ప్రక్రియతో దూరం చేస్తుందని అలాగే జీఓ నం.107, 108లు వైద్య విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించేందుకు సన్నద్ధం చేయడానికి పీడీఎస్‌యూ జిల్లా మహాసభ వేదిక కానుందని తెలిపారు. ఈసమావేశాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారానికై, పీడీఎస్‌యూ నిర్మాణం తదితర సమస్యలపై సమీక్షించనున్నట్లు వారు తెలిపారు. విద్యారులు, మేధావులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామికవాదులు పెద్దఎత్తున ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు బాలాజీ, నవీన్, రవితేజ, రమణ, విజయ్, బాలు, రవీంద్ర, కిరణ్, దయానగర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా సింహ్మాగర్జనకు తరలిన దూదేకులు




**నందికొట్కూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త:** దూదేకుల సమస్యల పరిష్కారం కోసం ఆదివారం సాయం త్రం గుంటూరులో జరిగే సింహ్మాగర్జనకు దూదేకుల హాక్కు పోరాట సమితి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్ళారు. ఈ సంధర్భంగా దూదేకుల హాక్కుల పోరాట సమితి నాయకులు ఖాజావలి మాట్లాడుతు దూదేకుల జాతికి చట్టసభలలో అవకాశం కల్పించాలని ఎన్నో ఏళ్ళుగా పోరాడుతున్నామని, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి దూదేకులు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని ప్రభుత్వాలు మారుతున్న మమ్మల్ని పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో దాదాపుగా 20లక్షలకు ఉన్న తమను రాజకీయ నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని, ఇప్పటికైన తమను గుర్తించకపోతే రానున్న ఎన్నికల్లో తమ సత్తాను చాటి తగిన గుణపాఠం చెబుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్‌బాష, కలమందలపాడు మౌలాలి, చౌట్కూరు అబ్దుల్లా, మల్యాల గూడుబాష,ముచ్చుమర్రి రజాక్ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తరలి వెళ్ళారు.

## గుండెపోటుతో వైకాపా కార్యకర్త మృతి

**నందికొట్కూరు,అక్టోబర్ 29, ప్రభాతవార్త:** పట్టణంలోని శేషశయనారెడ్డినగర్‌లో వైకాపా కార్యకర్త బైరెడ్డి సిద్దార్థరెడ్డి అభిమాని పట్టణ యూత్ వింగ్ ప్రసిడెంట్ హిదయతులా (లడ్డు) సోదరుడు శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెం దాడు. ఈ విషయం తెలిసిన వెంటనే మున్సి పల్ చైర్మన్ దాసి సుధా కర్‌రెడ్డి మృతదేహాన్ని సంధర్శించి నివాళీలు అర్పించి మంచి కార్య కర్తను కోల్పుయామ న్నారు. ఈ కార్యక్రమం లో శ్రీనంది కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీకాంత్, పట్టణ వైకాపా ఉపాధ్యా క్షులు చింతా విజ్జి, రజనికుమార్‌రెడ్డి పాల్గొ న్నారు.



## రెడ్‌క్రాస్ సేవలు సద్వినియోగం చేసుకొండి

**- ఒకేసారి 5000 మందికి అర్గాన్ డోనేషన్ గురించి అవగాహన : జెడి లక్ష్మీనారాయణ**

**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 29,ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా శ్రీశైల ప్రాజెక్టు పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకల్లో రెడ్‌క్రాస్ ప్రతినిధులు దస్తగిరి అధ్వర్యంలో రక్తదానశిబిరం ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్, సిబిఐ మాజీ డైరెక్టరు జెడి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జెడి లక్ష్మీనారాయణ పూర్వవిద్యార్థులతో మాట్లాడుతూ రెడ్‌క్రాస్ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. నాజీవితంలో నేను ఇప్పటివరకు 61 సార్లు రక్తదానం చేశానని ప్రతిఒక క్కరు రక్తదానం చేయాలని రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతిఒక్కరు రెడ్‌క్రాస్



సేవలు ఉపయోగించుకొని రెడ్‌క్రాస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని మన పిల్లలకు, యువతకు సమాజయుతులుగా ఎదిగేలా ప్రొత్సహించాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు రెడ్‌క్రాస్ ద్వారా 5000 వేల మందికి అర్గాన్ డోనేషన్ గురించి అవగాహన కల్పించామన్నారు. ఈవజ్రోత్సవ వేడుకల్లో రెడ్‌క్రాస్ సేవా సంఘం ప్రతినిధులు దస్తగిరికి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..

**- సర్పంచ్ ఆరుబట్ల నాగమ్మ,వైస్ ఎంపిపి మహదేవమ్మ**

**హొళగుంద,అక్టోబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గజ్జహళ్లి సర్పంచ్ ఆరుబట్ల నాగమ్మ,వైస్ ఎంపిపి మహదేవమ్మలు అన్నారు. ఆదివారం మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో తేరుబజార్ నుండి పోతులింగేశ్వరస్వామి దేవాలయం వరకు సిసిరోడ్డు నిర్మాణ పనులను భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయానికి రూ.20లక్షలు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం గత కొన్ని రోజుల క్రితం గడపగడప కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి గ్రామానికి రూ.20లక్షలు మంజూరు చేయాలని అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. తేరుబజార్ నుండి పోతులింగేశ్వర స్వామి దేవాలయం వరకు వర్షం వస్తే చిన్నారులు,వృద్దులు నడవలేని పరిస్థితి ఉండేదన్నారు. ఈ విషయం మంత్రి జయరాం దృష్టికి తీసుకెళ్లడంతో సచివాలయానికి రూ.20లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు గిరిమల్ల,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప,సచివాలయ కన్వినర్ ఇమామ్ హుసేన్,దస్తగిరి,వైసిపి నాయకులు మూకయ్య,కిష్టప్ప,సవారి,తిమ్మయ్య,రామలింగ,రాము,నాగప్ప, కౌతాళం షేక్షావలి,నజీర్,ముత్తయ్య,మహబూబ్,లింగప్ప,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మొండివైఖరి విడనాడాలి

**ఆస్పరి,అక్టోబరు 29,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కక్ష్యపూరితంగానే వైసిపి ప్రభుత్వం జైలుకు పంపిందని ఆ మొండివైఖరిని వైసిపి ప్రభుత్వం విడనాడాలని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు,తంగరడోన ఎంపిటిసి నరసన్నలు డిమాండ్ చేశారు. ఆదివారం ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఆస్పరిలో నిజం గెలవాలి..న్యాయం గెలవాలి..అంటూ



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబునాయుడును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఎప్పటికైనా నిజమే గెలుస్తుందన్నారు. తక్షణమే చంద్రబాబునాయుడును విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వినర్లు తిమ్మన్న,శ్రీనివాసగౌడ్,సోమనాథ్ తదతరులున్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా పెద్దదస్తగిరిస్వామి ఉరుసు

**వెల్దుర్తి,అక్టోబర్29,ప్రభాతవార్త :** వెలు ర్తి పట్టణంలోని 2వ వార్డులో వెలసిన హాజరత్ పెద్దదస్తగిరిస్వామి దర్గాలో ఉరుసు మహోత్సవం అశేష సంఖ్యలో హాజరైన భక్తుల నడుమ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.3 రోజుల కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన ఆదివారం పెద్ద దస్తగిరిస్వామి ఉరుసు నిర్వహించి పాతేహాః జరిపించారు .భక్తాదులకు వారు మధ్యాహ్నం,రాత్రి సమయాల్లో అన్నదానం ఏర్పాటుచేశారు.ఉరుసును పురస్కరించుకొని చెక్కభజన చేశారు.ఈ సందర్బంగా నిరా వ్యాహకులు మాట్లాడుతూ సోమవారం కిస్తీలు(జార్తా)లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.



## వైసీపీ ప్రభుత్వానికి టీచర్ల ఓట్లు అవసరం లేదా?

**- మాకు రావాల్సిన కోట్ల రూపాయల బకాయిలు చెల్లించు సిఎం గారు..**

**- ఏపీటిఎఫ్ నాయకులు**

**నంద్యాల విద్య, అక్టోబరు 29,ప్రభాతవార్తః** వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షకట్టినట్టు వ్యవసహారిస్తు మానసికంగా వేదిస్తుందని రాష్ట్రంలో ఏ ఉద్యోగులకు లేని నియమ నిబధనలు అన్ని ఉపాధ్యాయులపైనే అమోదించడం కక్షపూరిత వ్యవహారం కాదా అంటూ ఏపీటిఎఫ్ జిల్లా నాయకులు శివయ్య, రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం ఏపీటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయులతో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న ఫేస్ అటెండెన్స్ యాప్‌లో 5 నిమిషాల గ్రేస్‌పిరియడ్ ఉండేదని అదికూడ తీసివేశారన్నారు. సర్వర్ సమస్యను పరిస్కరించకుండా 9 గంటలోపే ఫేసియల్ అటెండెన్స్ వేసే నిబంధన తీసుకురావడం, వాటిని జీతాలకు లింకప్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిపాఠశాలకు, ప్రతి ఉపాధ్యాయులనికి ఫెషియల్ అటెండెన్స్‌కోసం వివిధ యాప్‌ల కోసం ప్రత్యేకంగా సెల్‌ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా దొర్నిపాడు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా పుల్లయ్య, అధికారిగా రామచంద్రారెడ్డి వ్యవహారించారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కాశీం, ముస్తాఫాలను, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి, వాణి, బాలకృష్ణ, కార్యదర్శులుగా కళ్యాణ్‌కుమార్‌రాజ్, వరలక్ష్మి, సుధాకర్, అల్తాప్ అహమ్మద్, జిల్లా కౌన్సిలర్లుగా మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు, ఎల్ శ్రీదర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు తెలిపారు.



## 31న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**నందికొట్కూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త:** ఈ నెల 31న నందికొట్కూరు పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించబడుతుందని కమీషనర్ పి.కిషోర్ ఓ ప్రకటనలో తెలిపారు. చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి పాలకులు హాజరవుతారని కావున సంభంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## ఆర్టీసి డ్రైవర్‌పై దాడి అమానుషం

**నందికొట్కూరు, అక్టోబర్ 29,ప్రభాతవార్త:** ఒంగోలు జిల్లా కావలిలో ఆర్టీసి డ్రైవర్ రామ్‌సింగ్‌పై దాడి చేయడం అమానుషమని ఇందుకు భాధ్యులైన వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆర్టీసి ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇ.లక్ష్మణ్‌గౌడ్



ఆధ్వర్యంలో స్తానిక బస్టాండులో ఆర్టీసి ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కండెక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు కలిసిన మహేంద్రనాయుడు

**దేవనకొండ,అక్టోబరు 29,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో ఆదివారం జరిగిన ఓబిసి సమావేశంలో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ఏపి వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మస్తాన్‌వలిలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పలువురు నాయకులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విధివిధానాలపై చర్చించినట్లు తెలియజేశారు. అలాగే కర్నూలు జిల్లా,ఆలూరు నియోజకవర్గంలోని సమస్యలను రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.



## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి అమానుషం..

**ఆదోనిలీగల్, అక్టోబర్29, ప్రభాతవార్త ;** కావలిలో ఆటోనగర్ డిపోకు చెందిన డ్రైవర్ రామ్‌సింగ్‌పై జరిగిన దాడి అమానుషమని ఆదోని ఆర్టీసీ డిపో ఉద్యోగుల సంఘం జిల్లాధ్యక్షుడు ఎస్.వి.కుమార్, చీఫ్



అడ్వైజర్‌లు రంగస్వామి, లక్ష్మన్న తీవ్రంగా ఖండించారు. కావలిలో బస్సును తమకు సైడ్ ఇవ్వలేదన్న కారణంచేత కొంతమంది దుండగులు బస్సును ఆపి డ్రైవర్ రామ్‌సింగ్‌ను కిందకు లాగి దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి దారుణాలు ముమ్మందు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం డిపో ముందు గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా డ్రైవర్ రామ్‌సింగ్‌పై జరిగిన దాడిపై చర్చించారు. ఆర్టీసీ ఉద్యోగులకు రక్షణ లేకుండా పోతుందని వారు ఆరోపించారు. ఉద్యోగులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీపీ రాముడు, గోవిందు, శివుడు, శంకర్‌దాదా, ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సరికొత్త పరిపాలన విధంగా జగన్ పాలన




**జూపాడుబంగ్లా ,అక్టోబర్ 29, ప్రభాతవార్త :** జగనన్న గ్రామ, వార్డు సచివాలయల ద్వారా దేశంలో ఎక్కడ లేని విధంగా సరికొత్త పరిపాలన విధానాన్ని తీసుకొచ్చారని జూపాడుబంగ్లా జెసిఎ కన్వీనర్ నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వైసీపీ కార్యకర్త ఆ గ్రామంలోని ప్రతి ఇంటిని తట్టి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ద్వారా పొందే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో జెడ్పీటీసీ పోచా జగదీశ్వరెడ్డి ,వైఎస్ఆర్‌సిపి మండల, ,మండల ఉపాధ్యక్షులు, కన్వీనర్ కృష్ణారెడ్డి, వైకాపా జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుమలేశ్వరరెడ్డి, సొసైటీ చైర్మెన్ వైవి రమణ, నాగశేనారెడ్డి, దినేష్, గోవింద్,గోకారి, నరసింహ యాదవ్,హరికృష్ణ, గృహ సారథులు,వాలెంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నానారు.

## వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ సీనియర్ నాయకులు



**కౌతాళంరూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త ;** మండలంలోని చూడి గ్రామంలో నాయిబ్రాహ్మణ కుల బంధువుల వారి కుటుంబంలో టీడీపీ పార్టీ కార్యకర్త కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను వాల్మీకి మాజీ ఫెడరేషన్ డైరెక్టర్, మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య ఆశీర్వదించారు. కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సురేష్, పూజారి, సన్నప్ప, రామయ్య, బుడదొడ్డి గోపాల్, ఉచ్చప్ప, మైలారి,లక్కే గోవిందు, మణికంఠ, యంకప్ప, దుర్గయ్య, మహంతేష్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వైకాపా ప్రభుత్వంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు

**కొత్తపల్లి,అక్టోబర్ 90,ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం ముందుకు పోతుందని జడ్పీటిసి సోముల సుధాకర్‌రెడ్డి అనానరు. ఆదివారం మండల కేంద్రంలో జేసిఎస్ కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్పీటిసి మాట్లాడుతు జగనన్న మళ్ళీ సి.యం.గా చేసుకునేందుకు రాష్ట్ర శాప్ చైర్మన్




బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అంధిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్ళీ జగనే రావాలనే నినాదంతో ముందుకు వెళ్ళాలని కార్యకర్తలకు దిశ నిర్ధేశం చేశారు. కెడిసిసిచైర్మన్ గౌరు జనార్ధన్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, కో-ఆప్సన్ మెంబర్ మహామ్మద్‌గౌస్, గువ్వలకుంట్ల ఎంపిటిసి స్రవంతి, ముసలిమడుగు సర్పంచి జమిలాభీ, ఎర్రమఠం బాల ఎల్లయ్య, వివిధ గ్రామాల సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం

నంద్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు అయా శాఖల అధికారులు, అయా శాఖలకు సంబంధిత అధికారులు సమాచారంతో హాజరుకావాల న్నారు. జిల్లాలోని డివిజన్, మండల, మున్సి పాలిటిల్లో నిర్వహించే స్పందన కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

- నాలుగు కేసుల్లో నలుగురు అరెస్ట్



ఆదోనిలీగల్, అక్టోబర్29, ప్రభాతవార్త ;
ఆదోని సెబ్ సీఐ హరిక్రిష్ణ, వారి సిబ్బంది, ఇస్పే ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి నాటుసారా బట్టీపై దాడులు నిర్వహించారు. మొత్తం నాలుగు కేసుల్లో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోని పట్టణంలోని బాలనాగన్న చెరువు వద్ద దాడులు నిర్వహించగా, అక్కడ బోయ శివ యొక్క నాటుసారా బట్టిని గుర్తించి 300 లీటర్ల బెల్లం ఊట, ఐదు లీటర్ల నాటుసారాను గుర్తించి, సదరు ముద్దాయిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అక్కడికి సమీపంలోని బోయ చిరంజీవి అనే వ్యక్తి వద్ద 400 లీటర్ల బెల్లం ఊట, ఐదు లీటర్ల నాటుసారాని గుర్తించి అతడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఆదోని పట్టణంలోని ఈరన్న అనే వ్యక్తి వద్ద ఒక కర్నాటక మద్యం బాక్సుని గుర్తించి అతడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే రైల్వే స్టేషన్ సమీపంలో ఉరుకుందమ్మ అనే మహిళ వద్ద ఐదు కర్ణాటక మద్యం బాక్సులు గుర్తించి ఆమెను అరెస్టు చేసినట్లు తెలిపారు. భాస్కర్‌రెడ్డి కాలనీ వద్ద ఆదోని పట్టణానికి చెందిన బోయ నరసింహులు స్రవంతి అనే వ్యక్తులు 12 ఓసీ డీలక్స్ విస్కీ కర్నాటక మద్యం బాక్సులు కలిగి ఉండగా గుర్తించి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. మొత్తం నాలుగు కేసుల్లో నలుగురు వ్యక్తులు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బాలుడు అదృశ్యంపై కేసు నమోదు

కొలిమిగుండ్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కొలిమిగుండ్ల మండలం బందర్లపల్లె గ్రామానికి చెందిన గోగుల ప్రవీణ్ (13) అనే బాలుడు శనివారం అదృశ్యమయినట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గోగుల ప్రవీణ్ శనివారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఎక్కడ వేతికినా అచూకి లభించకపోవడంతో బాలుడు తండ్రి గోగుల రామచంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.

# ప్రజా సంక్షేమంతోనే ప్రజల్లోకి - గంగుల




చాగలమర్రి, అక్టోబర్29, ప్రభాతవార్త:
ప్రజా సంక్షేమంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెలుతుందని రాష్ట్ర జలవనరుల సంఘం ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తిప్పనపల్లె, చిన్నబోధనం, మల్లివేముల గ్రామం, చాగలమర్రి పట్టణంలోని వివిధ కాలనీల్లో జరిగిన రూ.35కోట్ల అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గంగుల బిజేంద్రారెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డిలకు జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాలుకాలో అభివృద్ధి జరిగింది అంటే అది ఒక్క గంగుల కుటుంబంతోనేనని వారు పేర్కొన్నారు. ఇంత అభివృద్ధి జరుగుతున్నా ప్రతిపక్షాలు పసలేని విమర్శలు చేస్తున్న యన్నారు. కేసీ కెనాల్‌కు నీరు విడుదల చేయించడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకులు కేసీ కెనాల్ నీటి విడుదల చేయించలేదని తాము రైతుల గురించి పట్టించుకోవడంలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. తాము ఎప్పుడు రైతుల బాగునే కోరుకుంటామన్నారు. వారు అధికారంలో ఉన్న ఐదేళ్ల ఏనాడైనా రైతుల గురించి పట్టించుకున్నారా అని విమర్శించారు. రైతుల మీద అప్పుడు లేని ప్రేమ ఇప్పుడు పుట్టుకువచ్చిందా అని విమర్శించారు. దోర్నిపాడు మండలంలో జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు స్పందన కార్యక్రమంలో పాల్గొన్నానని ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యేగా అక్కడ పాల్గొనే అధికారం నాకుందన్నారు. ఎమ్మెల్యే స్పందనలో ఎలా పాల్గొంటారు అని మంత్రిగా చేసిన అఖిలప్రియ ప్రోటోకాల్ గురించి మాట్లాడడం పాలన పై ఆమెకు ఎంత పట్టుందో అర్థమవుతుందన్నారు. ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళ్లి ప్రజాబలంతోనే శాసనసభ్యునిగా ఎన్నికయ్యాయని ఎవరో ఊరికే ఇస్తే తీసుకునే ఎమ్మెల్యే పదవి నాదికాదని ఎద్దేవా చేశారు. ఏదో తల్లిదండ్రుల చాటున వచ్చిన పదవిని అనుభవించి నాలుగు మాటలు మాట్లాడితే సరిపోతుందిలే అని పద్దతుల గురించి తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఒకాయన బీజేపీ అంటూ ఊర్లవెంట తిరుగుతూ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ అక్కడ నీళ్లు లేవు, ఇక్కడ రోడ్లు లేవు అని విమర్శిస్తున్నాయన ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని కళ్లు తెరిచి చూడాలన్నారు. ఏదో గ్రామాల్లో రెండు ట్రాక్టర్లతో కంకరతోలి నాలుగు రోడ్లు వేసినంతమాత్రన అభివృద్ధి కాదని విమర్శించారు. ఒకరి విమర్శలకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకులేదని ప్రజల మద్దతుతో గెలిచిన వ్యక్తిగా ప్రజలు ఏది అడిగిన సమాధానం చెప్పి ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడుగుతానన్నారు. లేనిపోని పసలేని విమర్శలు మానుకోని ప్రజలతో ఛీకొట్టించుకోకుండా ప్రజల మద్దతు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తులశమ్మ, యమ నరసమ్మ, ఉపసర్పంచ్ సోహేల్, జెడ్పీటీసీ లక్ష్మీదేవి, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాబీర్, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, ఎంపిటిసిలు పత్తి నారాయణ, వెంకటరాముడు, లక్ష్మిరెడ్డి, ఫయాజ్, మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, వార్డుసభ్యులు బురానుద్దీన్, షరీఫ్, ఆర్ఎస్ రమణ, చక్రంబీడీ ప్రొప్రైటర్ ముల్లా షబ్బీర్, ఖాదర్ బాషా, రామ గురివిరెడ్డి, శేషు రమేష్, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, అబ్దుల్లా, బాలకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, ఎంఈవో అనురాధ, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, జగ్గయ్య, డీఈ నరసింహులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది తదదితరులు పాల్గొన్నారు.



## పార్టీలకతీతంగా సిఎం సహాయనిధి అందిస్తున్నాం : ఎమ్మెల్యే

వెల్దుర్తి, అక్టోబర్29, ప్రభాతవార్త
పార్టీలకతీతంగా సిఎం సహాయనిధిని బాధితులకు అందిస్తున్నామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల పరిధిలో ఎమ్మెల్యే స్వగ్రామమైన చెరుకులపాడులో ఆదివారం సిఎం సహాయనిధి క్రింద మంజూరైన 7గురికి రూ.7లక్షల 48వేల రుపాయల చెక్కులను ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా అందించారు. వెల్దుర్తి, తుగ్గలి, క్రిష్ణగిరి మండలాల నుంచి సిఎం రిలీఫ్‌ఫండ్‌కు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద లేనటువంటి చికిత్సలన్నిటికి సిఎంఆర్ఎఫ్ క్రింద ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వెల్దుర్తి మండలంలోని నర్సాపురం నర్సింగ్ శివకేశవరెడ్డికి రూ.2లక్షల40వేలు, లక్ష్మీనగరం కురువ యల్లక్రిష్ణకు



రూ.22వేలు, గోవర్ధనగిరి కంచె నారాయణకు రూ.1లక్ష రుపాయలు, గువ్వలకుంట్ల మంగలి జ్యోతికి రూ.36వేలు, బొందిమడుగుల షేక్.రతన్ దాదా ఇంతియాజ్‌బాషకు రూ.2లక్షలు, ఉప్పర్లపల్లి అప్ప విమలకు రూ.1లక్ష20వేలు, కర్లకుంట ఈడిగ నారాయణకు రూ.30వేల రుపాయలు చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు తీసుకున్న వారందరూ సిఎం జగనన్నకు, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై అనుచిత వాఖ్యాలు చేస్తే సహించం

: బిజెపి మైనార్టీ రాష్ట్ర నాయకురాలు మోమిన్ షబాన



ఆత్మకూరు అక్టోబర్29, ప్రభాతవార్త: వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై మద్యం సేవించి మాట్లాడుతుందని అనుచిత వాఖ్యాలు చేస్తూ మహిళల పట్ల ఆగౌర్వంగా మాట్లాడిన విజయసాయిరెడ్డి తక్షణమే క్షేమాపన చెప్పాలని రెండు తెలుగు రాష్ట్రాలలో బిజెపి పార్టీ మోర్చ మహిళ నాయకురాలు ఇంచార్జ్ మోమిన్ షబాన తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇష్టారాజ్యంగా ప్రజలను మందుబాబులుగా తయారు చేసి కల్తిమద్యంతో వ్యాపారం కొనసాగిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు వైసిపి నాయకులు మందు తయారి కేంద్రాలను ప్రోత్సా హించి రాష్ట్రంలో విచ్చలవిడిగా అమకాలు జరుపుతుంది. వైసిపి ప్రభుత్వమే అని అన్నారు. తప్పులను ప్రశ్నించే మహిళలను ఆగౌరవ పరుస్తూ మాట్లాడడం ఎంత వరకు సబబు అన్నారు. నైతిక హాక్కు, వైసిపి పార్టీ నేతలకు లేన్నప్పటికి దేశ ప్రధాని నరేంద్రమోది ఒక మహిళను గౌరవించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి పార్టీ అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు అప్పజెప్పి పార్టీ అభివృద్ది కొరకు, బలోపేతం కొరకు బిజెపి పార్టీలో కీలక రాజకీయాలు చేస్తున్న పురందేశ్వరిని రాజకీయంగా సహించలేక చులకన మాట్లాడడం సరైంది కాదని అగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డి ఖబడ్దార్ అంటూ సవాల్ విసిరి బిజెపి పార్టీ మహిళల జోలికి వస్తే రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తామని పత్రిక ముఖంగా తెలియజేశారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి- ఎస్ఐ

జూపాడుబంగ్లా ,అక్టోబర్ 29, ప్రభాతవార్త :



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, సాధారణ ప్రజా జీవితానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జూపాడుబంగ్లా ఎస్ఐ మారుతీ శంకర్ హెచ్చరించారు. ఆదివారం పోలీసు స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో నేరాలకు పాల్పడకుండా, ఘర్షణలకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. రౌడీషీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు ప్రవర్తన కలిగిన రౌడీషీట్టర్లపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీషీట్లర్లుగా నమోదైన ప్రతి ఒక్కరు స్టేషన్లో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ పోలీసుల అనుమతి తప్పనిరిగా తీసుకోవాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండవర్ చేస్తామని హెచ్చరించారు.

## కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

బిజినవేముల(కోవెలకుంట్ల) అక్టోబరు 29, ప్రభాతవార్త :



చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టునుఏ నిరసిస్తు బిజినవేముల గ్రామంలో తెలుగు దేశం నాయకులు గజ్జుల వుశేనయ్య నేతృత్వంలో నిరసన తెలిపారు. రాష్ట్ర తెలుగు దేశం పార్టి అదేశాల మేరకు బనగానపల్లె నియోజక ఇంచార్చి బిసిజనార్దనరెడ్డి పిలుపుతో కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంలో తెలుగు తమ్ముళ్ల గజ్జలవుశేనయ్య, రాదాకృష్ణ, సుబ్బరాయుడు పెద్దవుశేనయ్య, తదితరులు అక్రమ అరెస్టును నిరసిస్తు నిరసన తెలిపారు.

## జనరంజక పాలన జగనన్నకే సాధ్యం

చాగలమర్రి, అక్టోబర్29, ప్రభాతవార్త:



రాష్ట్రంలో జనరంజక పాలన జగనన్నకే సాధ్యమవుతుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కదిరిపురం, కేపీతాండా, మూడురాళ్లపల్లె గ్రామాల్లో గడప గడపకు మనప్రభుత్వం కార ్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్‌లు లక్ష్మీదేవి, శ్రీలక్ష్మీబాయి, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి రాజేశ్వరి, నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణ, ఎద్దుల లక్ష్మిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జమాల్, అశోక్, నరసింహులు, మార్తయ్య, చంద్రమౌలిరెడ్డి, రామ్లు నాయక్, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, ఏఈలు జగ్గయ్య, కొండారెడ్డి, షాజహాన్, ఎంఈవో అనురాధ, ఏపీవో నిర్మల, పంచాయతీ కార్యదర్శి స్వప్న, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## వైసిపి పార్టికి రోజులు దగ్గర పడ్డాయి

కోవెలకుంట్ల, అక్టోబరు 29, ప్రభాతవార్త :



ఒక్క చాన్సు పేరుతో అదికారము చేపట్టిన రాష్ట్రాన్ని సర్వ నాశనము చేస్తు ప్రశ్నిస్తున్న బాబును 59 రోజులుగా జైలు పెట్టిన వైసిపి నాయకులకు రోజులు దగ్గర పడ్డాయని కోవెలకుంట్ల మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి అరోపించారు. అదివారము బనగానపల్లెలో బిసి అద్యక్షతన నియోజక వర్గ స్థాయి సమావేశము నిర్వహించారు. ఈసమావేశములో యన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతనము గడ్డం మాట్లాడుతూ వైసిపి దుష్ట పాలనకు చమరగీతము పాడే రోజులు దగ్గర పడ్డాయని మీరు చంద్రబాబు నాయుడు ఎంత కాలంపెట్టిన మా పార్టి అంత మైలేజి పెరుగుతుంది తప్ప తగ్గదని చెప్పారు. మీరు అయనను శారీకంగా జైల్లో పెట్టారు కాని అయన ప్రజల మనస్సుల్లో ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా మీ పార్టి నాయకులే మీ సియం చర్యలను అంగీకరించడము లేదని అరోపించారు. మీరు 16 నెలలో జైలు కూడి తిన్న వ్యక్తి అలాగే 10 సంవత్సరాలుగా బైలు మీద ఉన్న మీరు మా నాయకుడి తప్పుడు పట్టడము ఏమిటిని ప్రశ్నించారు. 60రోజులు గడుస్తున్న మీ దగ్గర ఒక్క అదారము లేదని ఉంటే చూపించాలని ప్రతి తెలుగు దేశం కార్యకర్త ప్రశ్నిస్తున్నాడని చెప్పారు.

# బిజి హళ్లి గ్రామంలో యువ దంపతులు అనుమానస్పద మృతి

హొళగుంద, అక్టోబరు 29, ప్రభాతవార్త
మండల పరిధిలోని బిజి హళ్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున యువ దంపతులు అనుమానస్పదంగా మృతిచెంది నట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల మేరకు ఇలా వున్నాయి. బిజి హళ్లి గ్రామానికి చెందిన వీరనాగమ్మ కుమార్తె రేణుకమ్మ(20) హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన బోయ రాజు(27)లకు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. వివాహం జరిగినప్పటి నుండి భార్యభర్తలు ప్రేమగా కలిసిమెలసి సంతోషంగా ఉండేవారు. దసరా పండుగ కోసం బిజి హళ్లి గ్రామానికి యువ దంపతులు వచ్చారు. పండుగ సందర్భంగా ఇంటి, బయటి వారితో సంతోషంగా గడిపారు. అయితే శనివారం రాత్రి ఇంట్లో బాగానే మాట్లాడి నిద్రపోయారని ఆదివారం తెల్లవారుజామున ఎంతకీ నిద్రలేవక పోవడంతో కుటుంబ సభ్యులు డోర్ తీసి చూడగా భార్య శవం నేలమీద, భర్త ఉరివేసుకుని వేలాడుతూ కనిపించారు. ఇంటిపక్కన వారికి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ శ్రీనివాసులు బిజి హళ్లి గ్రామానికి చేరుకుని మరణానికి గల కారణాలు కుటుంబ సభ్యులు, గ్రామస్తులను అడిగి తెలుసు కున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఈ మేరకు విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టి అర్దనగ్న నిరసన

: మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం
: సైకో పాలన పోవాలి.. బాబు పాలన రావాలి..

ఆత్మకూరు అక్టోబర్29, ప్రభాతవార్త: రాష్ట్రంలో సైకోపాలన పోయి బాబు రావాలి అనే నినాదాంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర ్యంలో నిరసన కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆదివారం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సి పాలిటిలో కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, నంద్యాల పార్లమెంట్ మైనార్టీ సెల్ నాయకులు కలిముల్లా, రాష్ట్ర తెలుగు యువత విభాగం నాయకులు వెన్న శ్రీధర్‌రెడ్డి, శ్రీశైలం నియోజక వర్గం తెలుగు యువత విభాగం యువ నాయకులు ఆర్ సతీష్‌బాబు, రాష్ట్ర మైనార్టీ నాయకులు నాగూర్‌ఖాన్, సోషల్ మీడియా ప్రచార నాయకులు సాయిదత్తు, ప్రముఖ సీనియర్ న్యాయవాది శఖమూరి గిరిరాజులు కళ్ళకు గంతలు కట్టి అర్ధనగ్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా తెలుగు తమ్ములు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమంను చేపట్టడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు తప్పా రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి అంటూ ఏమిలేదని విమర్శించారు. అవినీతి అక్రమాల పేరుతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం సరైంది కాదని అగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి ఆరోపణలలో కేసులు ఉన్న నాయకుడే రాజ్యం ఏళ్ళుతుంటే చంద్రబాబునాయుడు రాజకీయంలో ఎలాంటి అవినీతి మచ్చలేని నాయకుడుగా రాజకీయం కొనసాగిస్తుంటే అది చూసి ఓర్వలేక రాష్ట్ర ముఖ్యమంత్రి అక్రమ అరెస్టులు చేయించడం సరైందికాదని ద్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హోటల్ మున్నా, బాలయ్య, నబి, చిన్న, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్న సన్నిదికి పోటేత్తిన భక్తజనం



శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్29, ప్రభాతవార్త
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

# ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించి పూలచాదర్‌ను సమర్పించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లెరూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలో ఈనెల 26,27తేదిల్లో హజరత్ దస్తగిరిస్వామి వారి గంధం, గ్యార్మీ 33వ హజరత్ సయ్యద్‌షా అహమ్మద్ బాద్‌షా ఖాద్రీ వారి వార్షిక గంధం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ సమయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి దర్గాకు చేరుకుని పీఠాధిపతి సయ్యద్‌షా హుస్సేన్ బాద్‌షా ఖాద్రీ గారిని పూలమాలలతో సత్కరించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు, పూలచాదర్‌ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, కార్పెంటర్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

